పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో



రైల్వేస్టేషన్‌లో..



గన్నవరం విమానాశ్రయంలో



కిటకిట..!

ఓట్ల పండక్కి వచ్చేవారు, వెళ్లేవారితో విజయవాడ నగరం శనివారం కిటకిటలాడింది. ఓవైపు పండిట్ నెహ్రూ బస్టాండ్ రద్దీగా కనిపించగా, మరోవైపు విజయవాడ రైల్వేస్టేషన్ బిజిబిజీగా మారింది. ఇక ఎల్లలు దాటి ఎన్నికలకు వచ్చిన వారితో గన్నవరం విమానాశ్రయం కళకళలాడింది. హైదరాబాద్ నుంచి సొంత వాహనాల్లో వచ్చేవారితో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు క్యూ కట్టాయి.



ఓట్ల పండుగ

రేపే పోలింగ్.. అన్ని ఏర్పాట్లు పూర్తి

- 1,768 పోలింగ్ కేంద్రాలు.. 364 అత్యంత సమస్యాత్మకం
- ఎన్నికల విధుల్లో 11,878 మంది అధికారులు, సిబ్బంది
- భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ

పోలింగ్ సిబ్బందికి నేడు ఈవీఎంల అందజేత

ప్రచారం ముగిసింది. సమరానికి సర్వం సన్నద్ధమైంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల్లోని ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఆదివారం ఈవీఎంలను అందజేయనున్నారు. ఇక ఏడు అసెంబ్లీ స్థానాలకు 79 మంది అభ్యర్థులు, మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీడీపీ కూటమి, వైసీపీ మధ్యే ప్రధాన పోటీ జరగనుంది. కాగా, ఏర్పాట్లను కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో 1,768 పోలింగ్ కేంద్రాలుండగా, 139 ప్రాంతాల్లోని 364 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మకంగా గుర్తించారు. అక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 1,256 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. గన్నవరంలో 66, గుడివాడలో 52 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయని, అక్కడ పోలింగ్ సక్రమంగా జరిగేలా పోలీసులు, ప్రత్యేక మిలిటరీ దళాలతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు గన్నవరం, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని పర్యవేక్షించేందుకు 8 మంది ఆర్వోలు, 44 మంది ఏఈఆర్వోలు, 43 మంది ఎఫ్ఎస్‌టీలు, 51 మంది ఎస్ఎస్‌టీలు, 21 మంది వీఎస్‌టీలు, 8 మంది అకౌంటింగ్ అధికారులు, 9 మంది ఏఈవోలు, 22 మంది ఎంసీసీలు, 182 మంది సెక్టార్ అధికారులను నియమించారు. 410 మంది మైక్రో అబ్జర్వర్లను అందుబాటులో ఉంచారు. 192 రూట్లలో 642 వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను చేరవేసేందుకు, స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.



నోబుల్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

ఈవీఎంలు, ఎన్నికల మెటీరియల్ పంపిణీ కేంద్రాలివే..

ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిస్పాచ్ కేంద్రాల ద్వారా ఈవీఎంలు, ఎన్నికల మెటీరియల్‌ను ఎన్నికల అధికారులు, సిబ్బందికి అందజేయనున్నారు. గన్నవరం నియోజకవర్గానికి సంబంధించి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో, గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డులో, పెడన మార్కెట్ యార్డులో, మచిలీపట్నం నోబుల్ కళాశాలలో మెటీరియల్‌ను అందజేస్తారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పామర్రు మార్కెట్ యార్డులో, గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో మెటీరియల్ ఇస్తారు.

11,878 మంది అధికారులు, సిబ్బంది

పోలింగ్ విధుల నిమిత్తం 1,686 మంది పీవోలను, 2,050 మంది ఏపీవోలను, 7,739 మంది ఓపీవోలను నియమించారు. మొత్తంగా 11,878 మంది అధికారులను పోలింగ్ విధుల నిమిత్తం నియమించారు. వీరుకాకుండా రెగ్యులర్ ఉద్యోగులు 4,560 మంది, అంగన్వాడీ వర్కర్లు 1,491 మంది, కాంట్రాక్టు ఉద్యోగులు 162 మంది, 1,536 మంది జీఎస్‌డబ్ల్యూలను అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 15,39,460 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 7,46,071, మహిళలు 7,93,332 మంది, ఇతర ఓటర్లు 57 మంది. పెనమలూరు నియోజకవర్గంలో అత్యధికంగా 2,94,938 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా పెడనలో 1,67,564 మంది ఓటర్లు ఉన్నారు.



సెంట్రల్ సీపీఎం అభ్యర్థి ప్రచార వాహనానికి మైకుల తొలగింపు

ప్రచారానికి తెర.. ప్రలోభాల ఎర..

జిల్లాలో వైసీపీ నగదు, మద్యం పంపిణీ

- ఒక్కో ఓటు రూ.2 వేల నుంచి రూ.5 వేలకు..
- ఇప్పటికే భారీగా ఖర్చుచేసిన వైసీపీ అభ్యర్థులు
- అసెంబ్లీ అభ్యర్థి రూ.30 కోట్లు, ఎంపీ అభ్యర్థి రూ.60 కోట్ల ఖర్చు



(విజయవాడ, ఆంధ్రజ్యోతి) : ప్రచార పర్వం ముగిసింది. ఇక ప్రలోభాలపర్వం మొదలైంది. ఈ విషయంలో వైసీపీ నేతలు ముందంజలో ఉన్నారు. ఇప్పటికే తొలి విడత నగదు పంపిణీని పూర్తి చేసిన వైసీపీ నాయకులు మలి విడత శనివారం సాయంత్రం నుంచే మొదలుపెట్టారు. నిఘా అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులపై వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. మైలవరం టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వసంత కృష్ణప్రసాద్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన సన్నిహితుల ఇళ్లలో డబ్బు ఉందంటూ ప్రచారం చేస్తున్నారు. రెండు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల వైసీపీ నాయకులు ఇదే రకమైన ఎత్తుగడలను అనుసరిస్తున్నారు. ప్రత్యర్థులపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం, సందట్లో సడేమియాలా ఈ హడావిడిలో వారే డబ్బు పంచేయడం చేస్తున్నారు. నగదు, మద్యం పంపిణీ విచ్చలవిడిగా జరుగుతోంది. వైసీపీ అభ్యర్థుల ఒక్కొక్కరి ఖర్చు రూ.30 కోట్లు దాటినట్టు సమాచారం. పార్లమెంట్ అభ్యర్థులైతే అంతకు రెట్టింపు ఖర్చు చేశారంటున్నారు.

- మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని ఓ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి ప్రచారానికి రోజుకు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. కేటరింగ్ కాంట్రాక్టరుకే ఆయన రోజుకు రూ.50 వేల వరకు చెల్లించారు. ఆయన ప్రచారానికి వెళ్లిన సమయంలో హారతులు పట్టేందుకు మహిళలకు ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చినట్లు సమాచారం.
- గుడివాడ నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం నుంచే వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక్కో ఓటుకు రూ.5 వేల వరకు ఇస్తున్నట్లు సమాచారం.
- మైలవరం నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం నుంచి నగదు, మద్యం పంపిణీ ఊపందుకుంది. జగ్గయ్యపేట, నందిగామల్లోనూ మద్య ప్రవాహం ఎక్కువగా ఉంది.
- విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు భారీ ఎత్తున నగదు పంపిణీ చేస్తున్నారు. తూర్పులో ఓటుకు రూ.2 వేల వరకు ఇస్తుండగా, సెంట్రల్‌లో అదే స్థాయిలో పంపిణీ చేస్తున్నారు. సెంట్రల్‌లో కుక్కర్లు, హాట్‌బాక్సుల కూపన్లు అదనం.
- విజయవాడ తూర్పులోని కృష్ణలంక ఎం హోటల్ వద్ద వైసీపీ నాయకులు శుక్రవారం పట్టపగలే డబ్బు పంపిణీకి తెరతీశారు. ఓటరు స్లిప్పులు ఇచ్చే సాకుతో ఓటుకు రూ.2 వేల చొప్పున పంపిణీ చేశారు.
- పెనమలూరు నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం ఓటరు స్లిప్పులు ఇచ్చే సాకుతో ఇంటింటికీ వెళ్లిన వైసీపీ నేతలు స్లిప్పులతో పాటు ఓటుకు రూ.2 వేల చొప్పున లెక్కగట్టి ముట్టజెప్పారు.



వంశీతో అయిష్టంగా చేతులు కలుపుతున్న దుట్టా రామచంద్రరావు

మరో డ్రామా

ఇంకోసారి దుట్టాను కలిసిన వల్లభనేని వంశీ

- ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆసుపత్రికి..
- రోగులను పరీక్షిస్తున్న సమయంలో వంశీ రాక
- అయిష్టంగా ఆహ్వానించిన డాక్టర్ దుట్టా రామచంద్రరావు
- వంశీతో చేయి కలిపేందుకు విముఖత

బలవంతంగా లాక్కుని కరచాలనం చేసిన వంశీ

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : కనుచూపు మేరలో ఓటమి కనిపిస్తుంటే గెలుపు కోసం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నారు గన్నవరం వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ. కాపు సామాజికవర్గంలో పట్టున్న వైసీపీ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావును ప్రసన్నం చేసుకునేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా శనివారం హనుమాన్ జంక్షన్‌లోని దుట్టా ఆసుపత్రికి వెళ్లారు. ఆ సమయంలో దుట్టా ఓపీలో రోగులను పరీక్షిస్తున్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తన అల్లుడు శివభరత్‌రెడ్డితో కలిసి వచ్చిన వంశీని చూసి షాకైన దుట్టా అయిష్టంగానే ఆహ్వానించారు. తనకు మద్దతు ఇవ్వాలని కోరిన వంశీకి దుట్టా నుంచి ఎలాంటి హామీ లభించలేదు. వెనుదిరిగే సమయంలో దుట్టాతో కరచాలనం చేసేందుకు ప్రయత్నించగా, విముఖత చూపారు. దీంతో వంశీ బలవంతంగా దుట్టా చేయిని తీసుకుని కరచాలనం చేసి వెనుదిరిగారు.

సఫలమా..? విఫలమా..?

గన్నవరం నియోజకవర్గంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావుకు మంచి పేరుంది. కాపు సామాజికవర్గంలో పట్టు ఉంది. దివంగత నేత వైఎస్సార్‌కు సన్నిహితుడు. దుట్టా.. తొలుత కాంగ్రెస్‌లో, ఆ తర్వాత వైసీపీలో కొనసాగుతున్నారు. 2014లో వంశీ టీడీపీ అభ్యర్థిగా, దుట్టా వైసీపీ అభ్యర్థిగా పోటీపడ్డారు. ఆ సమయంలో దుట్టా రామచంద్రరావును వంశీ నానా దుర్భాషలాడారు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఆ తర్వాత వంశీ టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చారు. అప్పటి నుంచి దుట్టా వైసీపీలో సైలెంట్‌గా ఉండిపోయారు. 2021లో స్థానిక సంస్థల ఎన్నికల్లో దుట్టా కుమార్తె సీతారామలక్ష్మి ఉంగుటూరు నుంచి జెడ్పీటీసీగా ఎన్నికై జెడ్పీ చైర్మన్ రేసులో నిలిచారు. అయితే, వంశీ కారణంగా ఆమెకు ఆ పదవి దక్కకుండాపోయింది. ఇన్ని పరిణామాల తర్వాత వంశీ మళ్లీ దుట్టా కుటుంబ ఆశీస్సుల కోసం పాకులాడటం గమనార్హం. అయితే, వంశీతో చేతులు కలిపేందుకు దుట్టా ససేమిరా.. అంటున్నారు. దీంతో వంశీ తెలివిగా ఆయన కుమార్తె, అల్లుడిని తనవైపు తిప్పుకొని వారితో కలిసి ప్రచారం చేస్తున్నారు. ఆఖరి ప్రయత్నంగా శనివారం దుట్టాను కలిసేందుకు వంశీ వెళ్లారు. కానీ, వంశీ ప్రయత్నాలు ఫలించినట్లు కనిపించలేదు. వంశీకి తన తండ్రి మద్దతు తెలిపారని దుట్టా కుమార్తె సీతారామలక్ష్మితో ప్రకటన చేయించారు. కొద్దిసేపటికే దుట్టా రామచంద్రరావు అన్న కుమారుడు దుట్టా శివనారాయణ మరో ప్రకటన చేస్తూ వంశీ డ్రామాలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

వంశీ డ్రామాలను నమ్మొద్దు : దుట్టా శివనారాయణ

'ఎన్నికల్లో గెలుపు కోసం వల్లభనేని వంశీ కొత్త డ్రామాలకు తెరతీశారు. కాపు సోదరులెవరూ వంశీ డ్రామాలను విశ్వసించొద్దు. డాక్టర్ దుట్టా రామచంద్రరావు రోగులను చూస్తున్న సమయంలో వంశీ ముందస్తు సమాచారం లేకుండా వచ్చారు. గతంలో పలుమార్లు దుర్భాషలాడి, వ్యక్తిగతంగా రాజకీయంగా ఎన్నో అవమానాలకు గురిచేసిన వంశీ ఇప్పుడు గెలుపు కోసం కొత్త నాటకానికి తెరలేపారు. మద్దతు తెలపమని వంశీ కోరినప్పటికీ రామచంద్రరావు ఒప్పుకోలేదు. వంశీని ఎన్నికల్లో ఘోరంగా ఓడించడమే లక్ష్యంగా కాపు సోదరులు, దుట్టా అభిమానులు పనిచేయాలని కోరుతున్నా.' అని దుట్టా రామచంద్రరావు కుటుంబ సభ్యుడు దుట్టా శివనారాయణ అన్నారు.

కొడాలి నానీకి చుక్కెదురు

ప్రచారంలో ఆయన ముందే వైసీపీ వర్గపోరు

- ప్రచార రథం ఎందుకు ఎక్కించుకోలేదని ఘర్షణ
- అసహనంతో రథం దిగి వెళ్లిపోయిన ఎమ్మెల్యే

గుడ్లవల్లేరు/గుడివాడ, మే 11 : గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానీకి మరోసారి చేదు అనుభవం ఎదురైంది. ఎన్నికల ప్రచారం నిమిత్తం శనివారం గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామానికి వెళ్లిన ఆయన ముందే వైసీపీ గ్రామ నాయకులు వర్గపోరుకు దిగారు. అంగలూరు ఆంజనేయస్వామి ఆలయం సెంటర్ నుంచి ఎన్నికల ప్రచార రథం ప్రారంభం కాగా, గ్రామానికి చెందిన ప్రసాద్, ఆయన వర్గీయులను ఎమ్మెల్యే రథంలో తన పక్కన ఎక్కించుకున్నారు. కాగా, చంద్రాల పీఏసీఎస్ చైర్మన్ దుగ్గిరాల శేషుబాబును, సర్పంచ్ రవిని ఎందుకు రథం ఎక్కించుకోలేదని వైసీపీ స్థానిక నాయకులు పాలేటి చంటి, కసుకుర్తి బాబ్జీ ప్రశ్నించారు. దీంతో ఆ వర్గానికి నచ్చజెప్పి ప్రచార రథం ఎక్కించే ప్రయత్నం చేశారు. ఇంతలో తమ నాయకుడిని ఎందుకు విస్మరిస్తున్నారని శేషుబాబు పెద్దగా కేకలు వేశారు. సర్పంచ్ రవి కూడా తన అసమ్మతిని తెలుపుతుండగా ఘర్షణ వాతావరణం ఏర్పడింది. రోడ్డున పడి తోపులాటల వరకు వెళ్లింది. దీంతో కొడాలి నాని అసహనంతో ప్రచారం నిలిపివేసి, కారు ఎక్కి గుడివాడ వెళ్లిపోయారు.



ప్రచార రథం దిగి తన కారు వద్దకు వెళ్లిపోతున్న కొడాలి నాని

తాగునీటి కోసం శ్రీకాళహస్తి కాలనీవాసుల నిరసన

గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు శ్రీకాళహస్తి కాలనీకి వెళ్లిన ఎమ్మెల్యే కొడాలి నానీకి స్థానికుల నుంచి నిరసన ఎదురైంది. గో బ్యాక్.. అంటూ కాలనీవాసులంతా ముక్తకంఠంతో నాని కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. రెండున్నరేళ్ల మంత్రిగా పనిచేసి కనీసం తమకు గుక్కెడు నీరు ఇప్పించలేదని, ట్యాంకర్ల ద్వారా సరఫరా అవుతున్న నీరే దిక్కవుతుందన్నారు. ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయని నాని చెప్పిన సమాధానానికి కాలనీవాసులు భగ్గుమన్నారు. కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, అధికారం చేతిలో ఉంటే ప్రతిపక్షాలు ఎలా ఆపుతారని నిలదీశారు. దాదాపు అరగంట పాటు నానీని కదలనివ్వకుండా నిలుపుదల చేశారు. పోలీసుల సహాయంతో నాని అనుచరగణం అక్కడి నుంచి పలాయనం చిత్తగించింది.

వసూల్ బ్రదర్స్



నందిగామ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బ్రదర్స్ అరాచకాలు


- అభివృద్ధి మరిచి ఐదేళ్లలో భారీ దోపిడీ
- సెంటు పట్టాతో రూ. కోట్లు దోచేశారు
- మట్టి.. గ్రావెల్.. ఇసుక.. దేన్నీ వదల్లేదు
- మూడు రాజధానులకు మద్దతుగా పాదయాత్ర చేసిన ఘనులు


నందిగామ నుంచి ఎంతోమంది నాయకులు ఎమ్మెల్యేలయ్యారు. వసంత నాగేశ్వరరావు, ముక్కపాటి వెంకటేశ్వరరావు, దేవినేని రమణ మంత్రి పదవులు కూడా పొందారు. కానీ, అవినీతి, అరాచకం, అవకాశవాదాలతో నందిగామ చరిత్రలోనే అత్యంత దోపిడీదారులైన ప్రజాప్రతినిధులుగా మొండితోక సోదరులు ఘనతకెక్కారు. ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఆయన సోదరుడు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ఈ ఐదేళ్లలో అడుగడుగునా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు.

జనకేతనంలో..


NDA కూటమి బలపరిచిన
మచిలీపట్నం పార్లమెంట్
జనసేన పార్టీ
MP అభ్యర్థి
బాలశౌరి వల్లభనేని
EVM బ్యాలెట్
సీరియల్ నెంబర్
6
Ready
Ballot Unit
6 బాలశౌరి వల్లభనేని
పోలింగ్ తేది
మే
13
"గాజు గ్లాసు" గుర్తుకే ఓటేద్దాం..
మచిలీపట్నం పార్లమెంట్ కూటమి అభ్యర్థి
బాలశౌరి వల్లభనేని
గారిని గెలిపిద్దాం..!


NDA కూటమి బలపరిచిన
గుడివాడ నియోజకవర్గ
తెలుగుదేశం పార్టీ
MLA అభ్యర్థి
వెనిగండ్ల రాము
EVM బ్యాలెట్
సీరియల్ నెంబర్
4
Ready
Ballot Unit
4 వెనిగండ్ల రాము Venigandla Ramu
"సైకిల్" గుర్తుకే ఓటేద్దాం..
గుడివాడ అసెంబ్లీ కూటమి అభ్యర్థి
వెనిగండ్ల రాము
గారిని గెలిపిద్దాం..!


పెడన నియోజకవర్గ ఓటరు మహాశయులకు నమస్కారములు
అండగా ఉంటాను..
ఓటువేసి ఆశీర్వదించండి..
బ్యాలెట్‌లో వరుస నెంబరు
3
పెడన శాసనసభ నియోజకవర్గం
ఎన్నికల నమూనా బ్యాలెట్
3 కాగిత కృష్ణప్రసాద్
సైకిల్ గుర్తుకే మన ఓటు
శ్రీ వల్లభనేని బాలశౌరి గారు
తెలుగుదేశం, బి.జె.పి., జనసేన పార్టీల ఉమ్మడి M.P. అభ్యర్థి
విజ్ఞానవంతులైన పెడన నియోజకవర్గ ఓటరు మహాశయులారా మీ అమూల్యమైన రెండవ ఓటును బ్యాలెట్‌లో వరుసనెంబరు 3లో సైకిల్ గుర్తుపై వేసి జనసేన, బి.జె.పి పార్టీలు బలపర్చిన తెలుగుదేశం పార్టీ MLA అభ్యర్థి శ్రీ కాగిత కృష్ణప్రసాద్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన.
ఎన్నికల గుర్తు
సైకిల్ గుర్తుకే మన ఓటు
పోలింగ్ తేది: 13-05-2024
సోమవారం
తెలుగుదేశం పార్టీ
పెడన
నియోజకవర్గం
శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు
జనసేన, బి.జె.పి పార్టీలు బలపర్చిన
తెలుగుదేశం పార్టీ M.L.A అభ్యర్థి


బి.జె.పి., జనసేన బలపరిచిన తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం అసెంబ్లీ అభ్యర్థి
కొల్లు రవీంద్ర గారి
బ్యాలెట్ నమూనా (ఇ.వి.ఎమ్)
వరుస నెం
అభ్యర్థి పేరు
ఫోటో
గుర్తు
బ్యాలెట్ నమూనా
1
2 కొల్లు రవీంద్ర
3
4
5
6
7
8
9
వరుస నెం
2
ఎన్నికల గుర్తు
సైకిల్ గుర్తుకే మన ఓటు
పోలింగ్ తేది :
13-05-2024
సోమవారం
సమయం : ఉ॥ 7 గం॥
నుండి
సా॥ 6 గం॥ వరకు
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
మీ అమూల్యమైన రెండవ ఓటును బ్యాలెట్‌లో వరుస నెం. 2 లో సైకిల్ గుర్తు పై వేసి, వేయించి జనసేన, బి.జె.పి. బలపర్చిన తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం అసెంబ్లీ అభ్యర్థి శ్రీ కొల్లు రవీంద్ర గారిని అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన
శ్రీ కొల్లు రవీంద్ర గారు
బి.జె.పి., జనసేన బలపర్చిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

బాలశౌరి, యార్లగడ్డలను గెలిపించాలి

హనుమాన్‌జంక్షన్, మే 11 : సుదీర్ఘ కాలంగా రాజ్యాధికారం కోసం ఎదురు చూస్తున్న కాపు సామాజికవర్గానికి జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వేగు చుక్కలా కనిపించాడని ఆయన నాయకత్వం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా సానుకూల స్పందన కనిపిస్తోందని దక్షిణ భారత కాపు సంఘం కన్వీనర్ దాసరి రాము తెలిపారు. హనుమాన్‌జంక్షన్‌లో జనసేన గన్నవరం నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు నివాసంలో రాము శనివారం విలేకరులతో మాట్లాడారు. పవన్‌కల్యాణ్ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తని, ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో 75వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. సమావేశంలో జనసేన నాయకులు అడపా వంశీ, వడ్డి శివనాగేశ్వరరావు, చలమలశెట్టి బుచ్చిబాబు, వీరమహిళలు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	155, 164, 175
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ.5.40



బిళ్లనపల్లిలో టీడీపీ శ్రేణుల బైక్‌ర్యాలీ

టీడీపీ కూటమితోనే అభివృద్ధి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మే 11 : సంక్షేమాభివృద్ధితో పాటు అరాచకపాలన నుంచి విముక్తి కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు విని యోగించుకుని టీడీపీ కూటమికి మద్దతు పలకాలని టీడీపీ నాయ కులు కలపాల సూర్యనారాయణ, రామకృష్ణప్రసాద్ శనివారం వేర్వేరు కార్యక్రమాల్లో తెలిపారు. రేమల్లెలో తెలుగు యువత ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బిళ్లనపల్లిలో రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 90 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కొత్తపల్లి, మడిచర్ల, కానుమోలు, కాకులపాడు, వేలేరు, తదితర గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీధుల్లో ర్యాలీ చేస్తూ ఆఖరి ప్రచారం నిర్వహించారు.

జగన్‌ది కపటప్రేమ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై

మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

గన్నవరం/ ఉంగుటూరు, మే 11 : నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అంటూ కపట ప్రేమను చూపించి ప్రతి ఒక్కరిని మోసగించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని సూరంపల్లిలో కూటమి అభ్యర్థులు యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లను కుల కార్పొరేషన్‌లుగా విభజించిన జగన్ వాటి ద్వారా కనీసం ఒక్కరికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయాడన్నారు. మరోవైపు సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. వైసీపీ పాలనలో బీసీలపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకువస్తారని మేనిఫెస్టో సాక్షిగా హామీ ఇచ్చారని తెలిపారు. నవరత్నాలు అంటూ నవమోసాలకు పాల్పడి రాష్ట్రాన్ని నవ్వుల పాలు చేశారన్నారు. ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తనయుడు వల్లభనేని అరుణ్‌శౌరి, చిమట రవివర్మ, సర్పంచ్ ఈలప్రోలు వాసు, గొట్టిపూళ్ల వీరబాబు, దేవరపల్లి కోటేశ్వరరావు, గొట్టిపూళ్ల శ్రీనాథ్, ఈలప్రోలు రాంబాబు, గోపాలం తదితరులు పాల్గొన్నారు.



పొట్టిపాడులో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలతో ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

పొట్టిపాడులో..

గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయాన్ని కోరుతూ, మండలంలోని పొట్టిపాడులో టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలతో కలిగే లబ్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

పొట్టిపాడు టీడీపీ నాయకుడు షేక్ వలీ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్యకర్తలు శనివారం ముద్దరబోయిన సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికీ ఆయన పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరినవారిలో మొఘల్ నాగరాజు, మొఘల్ శివాజీ, మొఘల్ నాగుల్‌మీరా, షేక్ మస్తాన్, షేక్ బాలాజీ, షేక్ బాబు, షేక్ కరీముల్లా, పఠాన్ బాజీఖాన్, షేక్ మీరావలీ, షేక్ దస్తగిరి తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఈసరి రవికుమార్, కర్నాటి మణికంఠ, స్థానిక నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు, గుండపనేని నాని, ముక్కు శివ, అట్లూరి నాని, గుడ్డేటి సుధాకర్, కడియాల బాబు తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాదలో ప్రచారం చేస్తున్న సీపీఎం అభ్యర్థి కళ్లం

మోదీ, జగన్‌ను గద్దె దించాలి

గన్నవరం, మే 11 : కేంద్రంలోని మోదీని, రాష్ట్రంలోని జగన్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శి ఆర్.రఘు అన్నారు. ఇండియా వేదిక బలపరిచిన సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ముస్తాబాదలో శనివారం ప్రచారం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రఘు మాట్లాడుతూ, వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాష్ట్రానికి జరిగిన మేలు ఒకటీ లేదన్నారు. దోచుకోవటమే తప్ప రాష్ట్రాన్ని ఉద్ధరించిందేమీ లేదని, కేంద్రంలోని మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశానికే ముప్పు అని , రాజ్యాంగాన్ని మార్చటంతో పాటు మత ఘర్షణలను ప్రోత్సహిస్తారని తెలిపారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాగరాజు, రాంబాబు, ఏసుదాసు, అరుణ్ పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఉంగుటూరు, మే 11 : ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మండల తహసీల్దార్ జేవీ సుబ్బారావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలవరకు పోలింగ్ జరుగుతుందని, ఆరు గంటలవరకు క్యూలో వున్నవారందరికీ ఓటువేసే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, తాగునీరు, టెంట్లు వంటి సౌకర్యాలు కల్పించామన్నారు. ఓటర్లందరూ తమ వంతు బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

కూటమిదే విజయం : బోడె



తాడిగడప కార్మికనగర్‌కట్టపై ప్రచారం నిర్వహిస్తున్న బోడె ప్రసాద్

పెనమలూరు, మే 11 : ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులే విజయకేతనం ఎగురవేయనున్నారని కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ అన్నారు. శనివారం తాడిగడప కార్మికనగర్ 1, 2 కట్టలపై జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రజలతో మాట్లాడారు. చంద్రబాబుకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని, రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన సైకో జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అన్నాక్యాంటీన్ల ద్వారా పట్టణాల్లో ఉండే పేద కార్మికుల పొట్ట నింపుతూ ఉంటే అది చూచి ఓర్వలేని సైకో వాటిని కూడా రద్దు చేసి వారి పొట్ట కొట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నాక్యాంటీన్లను పునరుద్ధరించి రూ . 15కే మూడు పూటలా భోజనం పెట్టి పేదల కడుపు నింపుతామని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీపైనే తొలి సంతకం పెడతామన్నారు. రాష్ట్రాభివృద్ధి సంక్షేమం కోసం టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. బోడె వెంట అనుమోలు ప్రభాకరరావు, తుమ్మల రాంకుమార్, నర్రా చంటి, నాగుల్ మీరా, అడపా శ్రీను, గంపా శ్రీను, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేదాకా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని బోడె ప్రసాద్ అన్నారు. శనివారం పోరంకి టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైసీపీ అభ్యర్థి ఈ రెండు రోజుల్లో ఎలాంటి చర్యలకైనా పాల్పడే అవకాశం ఉందని, వైసీపీ నాయకులు, కార్యకర్తల పట్ల ఒక కన్నేసి ఉంచాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ శాతాన్ని పెంచేట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పా రాజా, సూదిమళ్ల రవీంద్ర, అనుమోలు ప్రభాకర రావు, కొండా ప్రవీణ్, తుమ్మలపల్లి హరికృష్ణ, చార్లగడ్డ రాజాబాబు, వెనిగళ్ల కుటుంబరావు, దేవినేని రాజా, పీతా గోపీచంద్, కోయ ఆనంద్‌ప్రసాద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, బొర్రా వెంకట్, వణుకూరు విక్రమ్, రంజిత్, సుంకర రమేష్ పాల్గొన్నారు.

ఉయ్యూరు : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి వైసీపీని రాష్ట్రం నుంచి సాగ నంపాలని 20వ వార్డు కౌన్సిలర్ పండ్రాజు సుధారాణి అన్నారు. టీడీపీ పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థి బోడె ప్రసాద్, జనసేన మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం వార్డుల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ నాయకుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



గన్నవరంలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీతో ప్రతి ఇంటికి మేలు

గన్నవరం, మే 11 : టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు సిలిండర్‌లు ఉచితంగా ఇస్తారని టీడీపీ నాయకుడు, పడమట రంగారావు అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిలను గెలిపించాలని కోరుతూ, శనివారం ఎన్నికల ప్రచారం గౌడపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ, ప్రతి ఇంటికి మేలు జరగాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. అర్హులైన 15వేల మందికి ఇళ్లస్థలాలు అధికారంలోకి వచ్చిన 9 మాసాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటారని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే యార్లగడ్డ లక్ష్యంగా ఉన్నారన్నారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు, మే 11 : రాష్ట్రంలో అరాచక, అవినీతి, అసమర్థపాలనను అంతమొందించి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల కు విజయం చే కూర్చడం ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పాటు తద్వారా గ్రామ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. కూటమి నూజివీడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టామహేశ్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం వారితో కలసి నూజివీడు నియోజకవర్గం గొల్లనపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి జరగా లంటే వైసీపీని ఓడించాలన్నారు. గతంలో ఉయ్యూరు, పెనమలూరు ఎమ్మెల్యేగా కొలుసు పార్థసారథి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడి పారని గుర్తు చేశారు. పార్థసారథి, మహేశ్ యాదవ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, రాజులపాటి ఫణి, తేజ, బాబి ఆయనతో పాటు పాల్గొన్నారు.



నూజివీడు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో వైవీబీ రాజేంద్రప్రసాద్

కృష్ణా



తొలగించని జగనన్న గోరుముద్ద బోర్డు

కోడ్ ఉల్లంఘన !

ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనకు నిదర్శనం గుడ్లవల్లేరు ఎస్.ఐ.ఆర్.ఎం హైస్కూల్‌లో పోలింగ్ స్టేషన్ 184- 72 ఎదురుగా ఉన్న 'జగనన్న గోరుముద్ద' ప్రకటన బోర్డు.. కోడ్ అమలై ఇన్ని రోజులైనా అక్కడి ఎన్నికల అధికారులు బోర్డు తొలగించకపోవడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ప్రభావితం చేసేలా ఉన్న బోర్డును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - గుడ్లవల్లేరు

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	155, 164, 175
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.40



ప్రచారం ముగింపు రోజున బందరులో కొల్లు రవీంద్ర ప్రచార ర్యాలీ



గుడివాడ బైక్ ర్యాలీలో పాల్గొన్న టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము



చల్లపల్లి రోడ్‌షోలో అభిమానులు వేసిన గజమాలలో మండలి దరహాసం



టీడీపీలో చేరిన కుటుంబాల వారితో కాగిత కృష్ణప్రసాద్

కూటమి ప్రచార విజయోత్సవం

మచిలీపట్నం టౌన్, మే 11 : కూటమి విజయంతోనే అభివృద్ధి సాధ్యమని అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సోడిశెట్టి బాలాజీ పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్లు గనిపిశెట్టి గోపాల్, పల్లపాటి సుబ్రహ్మణ్యం తదితరులతో కలిసి శనివారం నగరంలోని 48, 49, 50 డివిజన్లు, బందరు మండలం గోకవరం, తాళ్లపాలెం, మోడి, సత్రవపాలెం, గిరిపురం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. చివరిరోజు ప్రచారం విజయోత్సవంలా సాడింది. తాళ్ళపాలెం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో గోపు సత్యనారాయణ, కొనకళ్ళ నాగరాజు, చిన్నం శివ, అక్కు మహంతి రాజా, వాకమల్లు శ్రీను, పల్లపాటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. కానూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎ.మహేశ్, కన్నయ్య, వెంకట సురేశ్, తాతారావు, వెంకటరమణ తదితరులు టీడీపీలో చేరారు. **పెడన :** పట్టణంలోని మాదిగగూడెం (11వ వార్డు)కు చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. గూడెంకు చెందిన రమేష్ నాయకత్వంలో పెడన నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలో టీడీపీలో చేరాయి. కమ్మగంటి బాబు, గుల్లంకి మాధవ, జనసేన నాయకులు వరుదు రామకృష్ణ పాల్గొన్నారు. **చల్లపల్లి :** ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన శనివారం కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్‌ల రోడ్ షో విజయ యాత్రలా సాగింది. రామానగరం, చల్లపల్లి, పాగోలు, మేకావారి పాలెంతోపాటు రాముడుపాలెం, నాదెళ్లవారిపాలెం, నడకుదురు, పురిటిగడ్డ, యార్లగడ్డ, నిమ్మగడ్డ, పాతనడకుదురు, వెలివోలు గ్రామాల్లో బుద్ధప్రసాద్ రోడ్ షో అట్టహాసంగా జరిగింది. చల్లపల్లిలో రావెళ్ల ఉదయ్‌కుమార్, నిడమానూరి దిలీప్‌కుమార్, మేకావారిపాలెంలో యార్లగడ్డ శ్రీనివాసరావు, గుత్తికొండ వంశీకృష్ణ ఆధ్వర్యంలో గజమాలలతో సత్కరించారు. వెలివోలులో వేములమడ కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగాయి. మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పైడిపాముల కృష్ణకుమారి, ముమ్మనేని నాని, సజ్జా చలపతిరావు, చోడగం విమల్‌కృష్ణ, మోర్ల శివ, పిండి రేవతి, ఎంపీపీ కోట విజయ రాధిక, డాక్టర్ యార్లగడ్డ రమేష్‌బాబు, పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, మేకా బంగారుబాబు, రాజులపాటి అంకమ్మ, సర్పంచ్‌లు వేములమడ రజిత, కొల్లూరి కోటేశ్వరరావు, డొక్కు నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వెలివోలు ప్రముఖులు వేములమడ జనార్ధనరావు, చల్లపల్లి సీనియర్ వైసీపీ నాయకుడు గోవాడ రాము, హనుమంతరావు జనసేనలో చేరారు. విమల్‌కృష్ణ, కొల్లూరి కోటేశ్వరరావు, డొక్కు నాగేశ్వరరావు, బొందలపాటి వీరబాబు, సోమిశెట్టి రాఘవేంద్రరావు పాల్గొన్నారు. **కూచిపూడి :** టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజా టీడీపీ నేతలు మండవ శ్రీకృష్ణ, మండవ రత్నగిరిరావు ఆధ్వర్యంలో మొవ్వలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. మండవ బాలత్రిపుర సుందరి, మండవ కోటేశ్వరరావు, గుత్తికొండ ప్రసాద్, వెంకటేశ్వరరావు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** యలమర్రులో శనివారం కుమార్‌రాజా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, సూరపనేని వెంకట సత్యనారాయణ, మసిముక్కు రాంబాబు, కలపాల కిషోర్, పాల్గొన్నారు. **పామర్రు :** కొత్త పెదమద్దాలి, కొండాయపాలెంలో శనివారం టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, కేదరాశిపల్లి శ్రీనివాసరావు, భాను అజయ్ పాల్గొన్నారు. **ఘంటసాల :** మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కొడాలి గ్రామంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. కంఠమనేని రాజగోపాల్, కోన రాజశేఖర్ పాల్గొన్నారు తాడేపల్లిలో టీడీపీ నేత పరుచూరి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యార్లగడ్డ వీరభద్రరావు, కొడాలి లక్ష్మణరావు, దండమూడి శివ నాగేశ్వరరావు, మొవ్వ కోటేశ్వరరావు (బాచి), బసవయ్య పాల్గొన్నారు. వేల్పూరు (పమిడిముక్కల) : తాతినేని రమేశ్ ఆధ్వర్యంలో శనివారం ముదిరాజుపాలెం, వేల్పూరులో ప్రచారం నిర్వహించారు. **నాగాయలంక :** మండలి బుద్దప్రసాద్ కుమార్తె కృష్ణప్రభ శనివారం అంబేడ్కర్ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. తలశిల స్వర్ణలత, లకనం నాగాంజనేయులు, నాగిడి ఆదిలక్ష్మి, కన్నా వెంకటేశ్వరరావు, లంకే శ్రీనివాస ప్రసాద్, కర్రి కృష్ణమూర్తి, భోగాది శివవిష్ణు, చీరాల తుపాను బాబు పాల్గొన్నారు. పెదకమ్మవారిపాలెంలో కృష్ణప్రభ ప్రచారం నిర్వహించగా, నబ్బినేని అబ్బాయి పాల్గొన్నారు. దక్షిణ చిరువోలులంక పరిధిలోని అయ్యవారిపాలెంలో గుడివాక శేషుబాబు, కూటమి నేతలు ప్రచారం చేశారు. **కోడూరు :** ఇస్మాయిల్ బేగ్ పేటలో మండలి బుద్ధప్రసాద్ కోడలు సాయి సుప్రియ, అల్లుడు శీలం అశ్విన్ కుమార్, మేనల్లుడు యలవర్తి రవితేజ, మేనకోడలు అంకిత పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య, ఒడుగు నాగబాబు, సుంకర లక్ష్మి, దొండపాటి శ్రీనివాసరావు, పూతబోయిన కరుణ కుమార్, కోట రాంబాబు, కాగిత రామారావు, బచ్చు వెంకటనాథ్, పిల్లి మల్లిఖార్జునరావు, గోగినేని సోమశేఖరరావు, వేములపల్లి రాజేష్, ఉల్లి శేషగిరిరావు, గాదె రమేష్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, ఇమ్రాన్, దామెర్ల నారాయణ, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. దివంగత డాక్టర్ శ్రీహరిరావు తమ్ముడు కోట శ్రీధర్ శనివారం మండలి వెంకట్రామ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. కోట రంగరాజు పెరుమాళ్లు కూడా చేరారు. జయపురం గ్రామపంచాయతీ ఏడో వార్డు మెంబర్ వాకా అనిల్, అతని అనుచరులు వాకా కిరణ్ తదితరులు మండలి సాయి సుప్రియ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. **అవనిగడ్డ :** ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ ఎడ్లంకలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఎస్సీ సెల్ నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్, కర్రా సుధాకర్, కొల్లూరి వాసు, కనగాల సత్యంబాబు పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని మండలి బుద్దప్రసాద్ కుమార్తె అవనిజ అవనిగడ్డలో పారిశుధ్య కార్మికులను కోరారు. కూటమి నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, విశ్వనాథపల్లి పాప, బండే కనకదుర్గ, మేడికొండ విజయ్, గుడివాక శేషుబాబు, రాజనాల వీరబాబు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** వేకనూరులో శుక్రవారం రాత్రి బుద్దప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్దప్రసాద్‌లను గెలిపించాలని కోరారు.

అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించాలి : వెనిగండ్ల రాము

గుడివాడ, మే 11 : గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. ప్రజావేదికలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు గుడివాడకు నాని ఏం చేసాడో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. గంట వర్షం పడితే గుడివాడ ప్రజలు నరకాన్ని చూశారన్నారు. తాగునీటి కష్టాలు నిత్యకృత్యమన్నారు. కొడాలి నాని చెత్త రాజకీయాలకు అభివృద్ధి కుంటుపడి గుడివాడలో ఒక తరం నష్టపోయిందన్నారు. నియోజకవర్గంలో 68,500 కుటుంబాలను నేరుగా కలిశానని, ప్రతి ఒక్కరూ తమ కష్టాలను ఏకరువు పెట్టారన్నారు. ప్రజలకు కావలసింది మాటలు కాదని, అభివృద్ధి, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అన్నారు. ఐదేళ్లలో జరిగిన కొద్దిపాటి అభివృద్ధి బాలశౌరి పుణ్యమే అన్నారు. అధికారం లేకున్నా సేవా కార్యక్రమాలను చేపట్టానన్నారు. నియోజకవర్గంలో కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తానని, శ్మశానవాటికల సమస్యలను, 100 రోజుల్లో శ్రీకాళహస్తికాలనీ నీటి సమస్యను పరిష్కరిస్తానని, ముస్లింల షాదీఖాను పూర్తి చేసి అందిస్తానని, కాలువల్లో పూడికను తొలగించి సాగునీరు అందేలా కృషి చేస్తానన్నారు. టిడ్కో లబ్ధిదారులను రుణవిముక్తులను చేస్తానని హామీ ఇచ్చారు. ఓటుతో జగన్, నానీలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఎంపీగా బాలశౌరి, ఎమ్మెల్యేగా తను గెలిపించాలని వెనిగండ్ల విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, యలవర్తి శ్రీనివాసరావు, దింట్యాల రాంబాబు, షేక్ ఇబ్రహీం, దారం నరసింహారావు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

వెనిగండ్ల ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్య చౌదరి, వార్డు, గ్రామ కమిటీలు, పార్టీ అనుబంధ కమిటీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



పెదమద్దాలిలో కుమార్‌రాజా ప్రచారం

ప్రపంచ స్థాయికి రోల్డ్‌గోల్డ్ పరిశ్రమ

మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం రోల్డుగోల్డు పరిశ్రమను అంతర్జాతీయస్థాయి విపణిలో నిలిపేందుకు కృషి చేస్తామని ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అసెంబ్లీ అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. పోతేపల్లిలోని జ్యూయలరీ పార్కులో జరిగిన ఆత్మీయ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జనసేన నాయకులు మాదివాడ రాము, గడ్డం రాజు, జ్యూయలరీ పార్కు ప్రతినిధులు చలమలశెట్టి నరసింహారావు, జి. రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



కొడాలిలో కూటమి నేతల పాదయాత్ర



ఫార్మశీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుడ్లవల్లేరు : ఫార్మశీ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. పది సంవత్సరాల పూర్వ విద్యార్థులు పాల్గొని ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మణరావు, అధ్యాపకులను సత్కరించారు. పూర్వవిద్యార్థుల అసోసియేషన్ సభ్యులు బి.అవినాష్ కుమార్, పి.దుర్గా శ్రీనివాస్, ఎ.సాయిధాత్రి, డి.లావణ్య, వి.భవ్య, కుందన, జోషి, అధ్యాపకులు అమీనాబీ, ప్రశాంతి, మోహన్ గాంధీ, సత్యశ్రీ పాల్గొన్నారు.



ప్రతిభావంతులకు అభినందన సత్కారం

పెడన : పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన భట్ట జ్ఞానకోటయ్య జడ్పీ హైస్కూల్ విద్యార్థులు కుర్మా సాత్విక, అన్నపూర్ణాదేవి, పిచ్చుక హారిక, బూసం జయబాషిత, నల్లా మోహనదుర్గ, మణికంఠలను 1975-76 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఒక్కొక్క విద్యార్థికి రూ. 3వేల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. రిటైర్డు డీవైఈవో మట్టా రాధాకృష్ణమూర్తి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చందన నారాయణరావు, మల్లంపల్లి శ్రీనివాసరావు, కొల్లూరి నాగభూషణం, సిద్ధినేని భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి అభివృద్ధి పట్టని జగన్ ప్రభుత్వం

- మెగా రక్షిత నీటి పథకాన్ని మూలనపడేశారు
- కాంట్రాక్టర్లకు బెదిరింపులతో నిలిచిన సబ్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం
- చినపాండ్రాక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాల లేమి

బంటుమిల్లి : బంటుమిల్లి మండలం అభివృద్ధిని వైసీపీ పాలకులు పూర్తిగా విస్మరించడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న అభివృద్ధి పనులను సైతం అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెడన నియోజకవర్గంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన మల్లేశ్వరం మెగా రక్షిత మంచి నీటి పథకం మూలన పడడానికి వైసీపీ ప్రభుత్వమే కారణమని ప్రజలు విమర్శించారు.



మెగా రక్షిత నీటి పథకాన్ని నిర్లక్షం చేశారు!

టీడీపీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు హయాంలో రూ. 14.50 కోట్ల అంచనాలతో రక్షిత మంచినీటి పథకానికి శ్రీకారం చుట్టారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్‌టెండర్ పేరుతో రక్షిత మంచినీటి పథకం పనులు పూర్తిగా ఆగిపోయాయి. మిగిలిన పనులు చేయకపోగా పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. వైసీపీ పాలకులు నిర్వాకం వల్ల బంటుమిల్లి , కృత్తివెన్ను మండలాల్లోని 16 గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడిపోతున్నారు. ప్రస్తుతం చెరువు బట్టలు ఉతకడానికి మాత్రమే ఉపయోగపడుతోంది. ● నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను నివారించేందుకు ప్రపంచ బ్యాంకు సాయంతో 2019లో దాదాపు రూ.38 కోట్ల అంచనాలతో 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు అప్పటి ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు శంకుస్థాపన చేశారు. పిల్లర్ల వరకు పనులు జరిగాయి. వైసీపీ అధికారంలోకి రాగానే అప్పటి ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడడంతో పనులు పూర్తిగా ఆగిపోయాయి. సబ్ స్టేషన్ ప్రాంతం పిచ్చిమొక్కలు, తుమ్మచెట్లకు నిలయంగా మారింది.



● తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపడడంతో అప్పటి ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు రూ. 1.40 కోట్ల అంచనాతో నూతన భవన నిర్మాణపనులు చేపట్టారు. కాంట్రాక్టర్ దాదాపు రూ.30 లక్షలు ఖర్చు పెట్టారు. ఈలోపు ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి వచ్చింది. బిల్లులు మంజూరు చేయకపోగా భారీ మొత్తంలో వైసీపీ నాయకులు కమీషన్ అడిగే సరికి కాంట్రాక్టర్ పరారయ్యారు.

● ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు చొరవతో చినపాండ్రాక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అన్ని వైద్య సదుపాయాలతో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వం ఆసుపత్రిని నడపలేకపోయింది. వైద్య పరికరాలు మూలన పడ్డాయి.

● బంటుమిల్లిలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అప్పటి ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు రూ. 4.80 కోట్ల నిధులు కేటాయించారు. పనులు ప్రారంభించే సమయానికి వైసీసీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పనులు రద్దు చేసింది. మరలా పను లు ప్రారంభించలేదు. అభివృద్ధి పనులు చేయకపోగా, జరుగుతున్న పనులుకు బిల్లులు చెల్లించలేదు. కమీషన్ల బెడద పెరిగిపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.



చేతకాని ప్రభుత్వం

డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు రూ.4.80 కోట్ల నిధులు కేటాయించారు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు నిలిపివేశారు. చిత్తశుద్ధి లేని, చేతకాని వైసీపీ ప్రభుత్వం పనులు చేపట్టలేదు.

- ఇల్లూరి లీలాకృష్ణ బంటుమిల్లి



చేసిందేమీ లేదు

మల్లేశ్వరం రక్షిత మంచినీటి పథకానికి అప్పటి ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు నిధులు కేటాయించి 14 ఎకరాల భూమి కొనుగోలు చేసి రెండో చెరువు తవ్వించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రెండో చెరువు అభివృద్ధి పనులు ఆగిపోయాయి. ఐదేళ్లగా చేసిందేమీ లేదు.

-చెన్ను శ్రీనివాసరావు, మల్లేశ్వరం సర్పంచ్



నిలిచిన పనులన్నీ పూర్తి చేస్తా

దోచుకోవడం దాచుకోవడం తప్ప వైసీపీ ప్రభుత్వానికి అభివృద్ధి చేతకాదు. రివర్స్ టెండరింగ్‌తో వైసీపీ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి బిల్లులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్లు పత్తా లేకుండా పోయారు. నేను గెలిచిన తరువాత నిలిచిన పనులన్నీ పూర్తి చేసి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా.

- కాగిత కృష్ణప్రసాద్, టీడీపీ అభ్యర్థి

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



అవనిగడ్డ, మే 11 : అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకేబాలాజీ తెలిపారు. అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం నియోజకవర్గంలో 267 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మెటీరియల్‌ను, ఎన్నికల సామాగ్రిని సిబ్బంది తీసుకెళ్లాన్నారు. అందుకు తగిన విధంగా డిస్ట్రిబ్యూటరీ కేంద్రం వద్ద కౌంటర్లు ఏర్పాటు చేయలని నియోజకవర్గ ఎన్నికల అధికారికి సూచించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఆహారం, ఇతర వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆర్వో బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, పెడనలో సాయుధ దళాల కవాతు



అవనిగడ్డ : నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటమే లక్ష్యమని అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ అన్నారు. శనివారం అవనిగడ్డలో పోలీసులు కవాతు నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలను పురస్కరించుకుని ఎవరైనా రెచ్చగొట్టే విధంగా ప్రయత్నించినా, గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకున్నామన్నారు. అవనిగడ్డ సీఐ త్రినాథ్, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు. **పెడన :** ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు శనవారం పట్టణంలో కవాతు నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఆర్వో పి. వెంకటరమణ, ట్రైనీ ఐపిఎస్ రమేష్‌బాబు, సిఐ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.